క్లుప్తంగా

రాస్తారోకోను విజయవంతం చేయండి

గజ్వేల్‌రూరల్: నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయడంతో పాటు నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తలపెట్టిన రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ.. బోర్డు వైఫల్యం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. డీఎస్సీ పోస్టుల సంఖ్యను 13,500కు పెంచాలని డిమాండ్ చేశారు.

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): బీఆర్‌ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప గడిచిన తొమ్మిదేళ్లలో ప్రజలకు చేసిందేమి లేదని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు విమర్శించారు. శుక్రవారం చిన్నకోడూరులో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్నందున మరోసారి ప్రజలను మోసం చేసేందుకు డ్రామాలు ఆడుతూ కొత్త పథకాలు ప్రకటిస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని.. వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, జయంత్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి అనుమతి తప్పనిసరి

హుస్నాబాద్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికల ప్రచార నిమిత్తం నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు సువిధ పోర్టల్‌లో అర్జీ పెట్టుకొని ఆర్డీఓ కార్యాలయంలో అనుమతి పొందాలని హుస్నాబాద్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బెన్ షాలోమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రచార వాహనాల అనుమతి, బహిరంగ సభలు, ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్లు, తాత్కాలిక పార్టీ ఆఫీస్ తదితర వాటి కోసం తప్పకుండా అనుమతి పొందాలని సూచించారు.

‘పల్లా’ బహిరంగ క్షమాపణ చెప్పాలి


మాట్లాడుతున్న అందె అశోక్

మద్దూరు(హుస్నాబాద్): జేఏసీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఈప్రాంత ప్రజల చిరకాల కోరిక అని అన్నారు. ప్రజల ఆకాంక్ష కోసం నాలుగు మండలాల ప్రజలు ఏడేళ్లుగా శాంతియుతంగా పోరాటం నిర్వహిస్తున్నారని అన్నారు. పల్లా క్షమాపణ చెప్పకపోతే బీఆర్‌ఎస్ నాయకులను చేర్యాలలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, సకినాల బాల్‌రాజు, తిగుల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న పర్సు అందజేత


పర్సును అందజేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లు

సిద్దిపేటకమాన్: కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చిన మహిళ పర్సు పోగొట్టుకోగా ట్రాఫిక్ కానిస్టేబుళ్లు గుర్తించి బాధితురాలికి అప్పగించారు. ఈసంఘటన సిద్దిపేట రైతు బజారు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన రుతిక కూరగాయలు కొనుగోలు చేయడానికి సిద్దిపేట రైతు బజారులో కూరగాయలు కొనుగోలు చేసే క్రమంలో తన వద్ద ఉన్న పర్సును పోగొట్టుకుంది. అక్కడే విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లు మల్లేశం, మల్లేశంగౌడ్ పర్సును గుర్తించి మహిళకు అప్పగించారు. పర్సులో రూ. 2,300 నగదు, విలువైన పత్రాలు ఉన్నాయి.

గెలుపే లక్ష్యంగా పని చేయండి

నంగునూరు(సిద్దిపేట): బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కర్ణాటక మాజీ ఎమ్మెల్యే కుమార్‌పాటిల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నర్మేటలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించే వ్యూహం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, యాదమల్లు, నారాయణ, వెంకట్‌రెడ్డి, రవి, సతీష్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రమేశ్‌రెడ్డి, స్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్సీ యాదవరెడ్డి,
ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, పక్కన వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం దిలాల్‌పూర్‌లో మండల బూత్ స్థాయి కమిటీల సమావేశం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. వ్యవసాయం దండగా అనే రోజుల నుంచి పండగలా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, సాగునీటి ప్రాజెక్టులు గ్రామీణ సమాజంలో గొప్ప పరివర్తనకు నాంది పలికాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గజ్వేల్‌లో ఈసారి ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు చేసేలా ఎన్నికల కార్యాచరణ ఉండాలన్నారు. ఇందుకోసం బూత్ కమిటీలు పటిష్టంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు బెండె మధు, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పీటీసీ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, సహకార సంఘం చైర్మన్ జేజాల వెంకటేశ్‌గౌడ్, నాయకులు మద్ది రాజిరెడ్డి, కృష్ణాగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, రవీందర్‌రావు, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, బొల్లారం ఎల్లయ్య, అశోక్, రమేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడి


సాగు గురించి రైతులకు వివరిస్తున్న బీఎన్‌రావు

మర్కూక్(గజ్వేల్): ఎకరా వరి సాగుకు అవసరమైన నీటితో నాలుగెకరాల ఆయిల్‌పామ్ పంటను సాగు చేయవచ్చని రాష్ట్ర ఆయిల్‌పామ్ కన్సల్టెంట్ డాక్టర్ బీఎన్‌రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన సంజీవరెడ్డి ఆయిల్‌పామ్ క్షేత్రంలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణాన్ని బట్టి మొక్కల పాదులలో తగినంత తేమ ఉండేలా నీరు అందించాలన్నారు. 8 సంవత్సరాల తర్వాత కోకో, మిరియాలు వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగేందర్‌రెడ్డి, ఆయిల్ ఫెడ్ అధికారులు శంకర్, విజయ్ ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): ఆయిల్‌పామ్ సాగువైపు రైతులు మొగ్గు చూపాలని రాష్ట్ర ఆయిల్‌పామ్ కన్సల్టెంట్ బీఎన్ రావు తెలిపారు. మండలంలోని తున్కిమక్తాలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడలు

సిద్దిపేటజోన్: అథ్లెటిక్స్‌లో బంగారు భవిష్యత్ ఉంటుందని స్కూల్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 16, 18, 20 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 140 క్రీడాకారులు పాల్గొన్నారు. సాయంత్రం ముగింపు సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి నాగేందర్ హాజరై క్రీడాకారులను అభినందించారు. వివిధ అంశాల్లో ఎంపిక అయిన వారిలో.. తేజస్విని, మౌనిక, రాహుల్, అరవింద్, గణేష్, దీక్షిత, అజయ్, అక్షిత, విష్ణు, నందు, సిరి, హారిక, నిఖిల్, రణధీర్, అజయ్ అభిషేక్, ఈశ్వర్, సాయిలు ఉన్నారు.

డీఆర్‌డీఓ సమీక్ష

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలో 50 మంది కూలీలతో పనులు చేయించాలని డీఆర్‌డీఓ పీడీ జయదేవ్ ఆర్య సూచించారు. బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. నర్సరీలు, హార్టికల్చర్ మొక్కలపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఓబులేషు, ఎంపీడీఓ రాము, ఈజీఎస్ ఏఈ రాజాబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సభ ఏర్పాట్ల పరిశీలన

హుస్నాబాద్: సీఎం కేసీఆర్‌పై ఉన్న నమ్మకం ,గౌరవంతో ప్రజా ఆశీర్వాద సభకు పల్లెలు కదిలి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఈనెల 15న నిర్వహించే కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014, 2018లో రెండుసార్లు ఎన్నికల ప్రచారాన్ని హుస్నాబాద్‌లోనే ప్రారంభించారని, మూడోసారి ఇక్కడినుంచి ప్రచారాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు


చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

దౌల్తాబాద్(దుబ్బాక)/కోహెడరూరల్ (హుస్నాబాద్): ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దౌల్తాబాద్ ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం శేరిపల్లి బందారం మొండి చింత వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దౌల్తాబాద్ వైపు వెళ్తుండగా ఆయన వాహనాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై సాయిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కోహెడ క్రాస్ వద్ద ఎస్‌ఐ తిరుపతి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.

‘తొలిమెట్టు’లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు


మేరీ మిట్టి- మేరా దేశ్ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు

గజ్వేల్‌రూరల్: ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసేందుకు నిర్వహించ తలపెట్టిన ‘తొలిమెట్టు’ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు భాగస్వాములవుతున్నట్లు గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ ఉమాశశి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తొలిమెట్టు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు వారంలో ఒక రోజు ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి ‘పిల్లల కోసం సామాజిక ఉద్యమం’ కార్యక్రమం చేపడుతారని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో తమ కళాశాల నుంచి 200 మంది వలంటీర్లు పాల్గొననున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే మేరీ మిట్టి- మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ‘అమృత కలశం’ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు తరలిరండి


మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: పట్టణంలో ఈనెల 15న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మహిళలు తరలిరావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత పిలుపునిచ్చారు. శుక్రవారం ఇంటింటికీ తిరిగి మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని హుస్నాబాద్ నుంచే ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజని, కౌన్సిలర్లు నళినిదేవి, సుప్రజ, కో ఆప్షన్ సభ్యులు శ్రీలత, అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోసం రోడ్డెక్కిన రైతులు


రైతులకు నచ్చజెబుతున్న ఎస్‌ఐ నరేష్

మిరుదొడ్డి(దుబ్బాక): కరెంటు కోతలతో పంటలు ఎండుముఖం పడుతున్నాయని శుక్రవారం మండల పరిధిలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్యాల క్రాస్‌రోడ్డులో బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఆందోళనకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేష్ మద్దతు తెలిపారు. విషయం తెలుసుకున్న మిరుదొడ్డి ఎస్‌ఐ నరేష్ విద్యుత్ అధికారులతో కలిసి ఆందోళన వద్దకు చేరుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి నిరసన కార్యక్రమాలు చేపట్టరాదని రైతులకు నచ్చజెప్పారు. కోతలు లేకుండా కరెంట్ ఇస్తామని విద్యుత్ అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ఆందోన విరమించారు. సుమారు గంట పాటు సాగిన ఆందోళనతో గజ్వేల్ మిరుదొడ్డి, దొమ్మాట రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

సంక్షిప్త వార్తలు

◆ **సఫాయి కార్మికుల శ్రమను గుర్తించాలి**



కొండపాక(గజ్వేల్): సఫాయి కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించాలని మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ ప్రభుత్వాన్ని కోరారు. కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి, ముద్దాపూర్, కుకునూరుపల్లి గ్రామ పంచాయితీల సఫాయి కార్మికులకు సొంత ఖర్చులతో దసరా, బతుకమ్మ పండుగను పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేశారు.

◆ **మాదిగలకు సామాజిక న్యాయం జరగాలి**

మిరుదొడ్డి(దుబ్బాక): రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు సామాజిక న్యాయం జరగాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి సిద్దిని రాజమల్లయ్య కోరారు. ఈనెల 23న తలపెట్టిన మాదిగల యుద్ధభేరి కరపత్రాలను శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు.

◆ **‘దళితబంధు’ను అడ్డుకోవడం సరికాదు**

మిరుదొడ్డి(దుబ్బాక): దళిత బంధు పథకాన్ని ఎన్నికల కోడ్ పేరుతో అడ్డుకోవడం సిగ్గుచేటని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, సీసీసీ జిల్లా కో ఆర్డినేటర్ సూకూరి ప్రవీణ్, డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిరుదొడ్డిలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. రెండో దశ దళిత బంధు పథకం అమలులో ఇప్పటికే దుబ్బాక నియోజకవర్గం వెనకంజలో ఉందన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు బాలనర్సు, రాజు పాల్గొన్నారు.

◆ **అధికారులు సమయం ఇవ్వాలి**

హుస్నాబాద్: ఎన్నికల ప్రచారంలో భాగంగా వాల్ రైటింగ్, పోస్టర్లు, ఫ్లెక్సీల ఏర్పాటు అనుమతి కోసం కొంత సమయం ఇవ్వాలని టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి ఎన్నికల అధికారులను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల అధికారులు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి అనుమతి తీసుకోవడానికి సమయం ఇవ్వాలని కోరారు.

◆ **ఓటు హక్కుపై అవగాహన**

మిరుదొడ్డి(దుబ్బాక): నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మిరుదొడ్డి ఎస్‌ఐ నరేష్ కోరారు. మండల పరిధిలోని చెప్యాలలో గురువారం రాత్రి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.

◆ **ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు**

వర్గల్(గజ్వేల్): ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వర్గల్ తహసీల్దార్ హరికిరణ్‌కుమార్ హెచ్చరించారు. శేరిపల్లిలోని సర్వేనంబర్ 448లో అర ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమణ యత్నం జరిగిందనే సమాచారంతో శుక్రవారం గ్రామానికి చేరుకుని పరిశీలించామని తెలిపారు.

◆ **నూతన నియామకం**

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని దేవక్కపల్లె కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పంజాల అజయ్ కుమార్‌గౌడ్‌ను నియమించినట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఓటర్లు ఇబ్బంది పడొద్దు


వడ్డేపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న గరిమా అగర్వాల్

రాయపోలు(దుబ్బాక): పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. శుక్రవారం మండలంలోని వడ్డేపల్లి, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆమె పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా కేంద్రాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని కేంద్రాల్లో ర్యాంపులు ఏర్పాటు చేయించాలన్నారు. అలాగే సరిగా వెంటిలేషన్ ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆమె వెంట తహసీల్దార్ దివ్య, ఎంపీడీఓ మున్నయ్య, సర్పంచ్ చంద్రశేఖర్, కొంరయ్య తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఎమ్మెల్యే సతీష్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేజేఆర్ గార్డెన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించి బెస్ట్ టీచర్ అవార్డులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా ట్రస్మా నాయకులు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం బీసీ, దళిత, మైనార్టీ బంధులో ప్రాధాన్యం కల్పించాలన్నారు. జీవిత బీమా హెల్త్ కార్డులు, హుస్నాబాద్ ట్రస్ట్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఉపాధ్యాయులకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, నియోజకవర్గ అధ్యక్షుడు కాయిత నారాయణరెడ్డి, కార్యదర్శి ఆదిరెడ్డి, కోశాధికారి సమ్మిరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్, నాయకులు శైలేందర్, శ్రీధర్‌రెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి కోనాపూర్ సర్పంచ్


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దౌల్తాబాద్(దుబ్బాక)/రాయపోలు/మిరుదొడ్డి: దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాపూర్ సర్పంచ్ పంచామి స్వామితో పాటు ముగ్గురు వార్డు సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈసందర్భంగా సర్పంచ్ స్వామి మాట్లాడుతూ.. సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై సుమారు ఐదేళ్ల గడుస్తున్నా నేటికీ ప్రోత్సాహం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. నిధులు లేక గ్రామంలో అభివృద్ధి పనులు చేయలేకపోయానని పేర్కొన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, నాయకులు అనిల్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

అలాగే రాయపోలు మండలంలోని రామారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు, మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన ఇద్దరు బీఆర్‌ఎస్ వార్డు సభ్యులతో పాటు మిరుదొడ్డికి చెందిన 20 మంది రైతులు బీజేపీలో చేరారు.

ఉత్సవాలకు వేళాయె..

- రేపటి నుంచి దేవీ శరన్నవరాత్రోత్సవాలు
- ముస్తాబైన విజయ దుర్గాక్షేత్రం


సంతాన మల్లికార్జున క్షేత్రం

కొండపాక(గజ్వేల్): మండలంలోని మర్పడ్గ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున క్షేత్రం విజయదుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 15వ తేదీ నుంచి 23 వరకు జరిగే ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల 15 ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రతిష్ఠ కలశస్థాపనతో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమై 23వ తేదీ సోమవారం విజయదశమి శమీపూజతో ముగుస్తాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వహణ కమిటీ సభ్యులు కోరారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

సిద్దిపేటఅర్బన్: మండలంలోని పొన్నాలలో కిరాణా దుకాణాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు సిద్దిపేట త్రీ టౌన్ సీఐ భానుప్రకాష్ శుక్రవారం తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బంది దుకాణాలపై దాడి చేసి 11 లీటర్ల మద్యం పట్టుకున్నారని పేర్కొన్నారు. పిల్లిగుట్ల శేఖర్ దుకాణంలో రూ.4 వేల విలువైన 8.5 లీటర్ల మద్యం, ఎద్దుల కుంటయ్య దుకాణంలో రూ. 3 వేల విలువైన 2.7 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

బతుకమ్మ సంబురాలు


దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు, అధ్యాపకులు


హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో..


చిన్నకోడూరులో బతుకమ్మలతో విద్యార్థులు

చిన్నకోడూరు(సిద్దిపేట)/హుస్నాబాద్‌రూరల్/ దుబ్బాకటౌన్: చిన్నకోడూరు మండలపరిధిలోని అనంతసాగర్, గంగాపూర్, అల్లీపూర్, చిన్నకోడూరు, ఇబ్రహీంనగర్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులతో కలిసి లెక్చరర్లు బతుకమ్మ ఆడిపాడారు. దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు వైభవంగా నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ స్వాతి, సాంస్కృతిక విభాగం కో ఆర్డినేటర్ వెంకటేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలను అందంగా పేర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.

క్లుప్తంగా

రాస్తారోకోను విజయవంతం చేయండి

గజ్వేల్‌రూరల్: నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయడంతో పాటు నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తలపెట్టిన రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ.. బోర్డు వైఫల్యం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. డీఎస్సీ పోస్టుల సంఖ్యను 13,500కు పెంచాలని డిమాండ్ చేశారు.

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప గడిచిన తొమ్మిదేళ్లలో ప్రజలకు చేసిందేమి లేదని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు విమర్శించారు. శుక్రవారం చిన్నకోడూరులో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్నందున మరోసారి ప్రజలను మోసం చేసేందుకు డ్రామాలు ఆడుతూ కొత్త పథకాలు ప్రకటిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని.. వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, జయంత్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి అనుమతి తప్పనిసరి

హుస్నాబాద్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికల ప్రచార నిమిత్తం నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు సువిధ పోర్టర్‌లో అర్జీ పెట్టుకొని ఆర్డీఓ కార్యాలయంలో అనుమతి పొందాలని హుస్నాబాద్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బెన్ షాలోమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రచార వాహనాల అనుమతి, బహిరంగ సభలు, ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్లు, తాత్కాలిక పార్టీ ఆఫీస్ తదితర వాటి కోసం తప్పకుండా అనుమతి పొందాలని సూచించారు.

'పల్లా' బహిరంగ క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న అందె అశోక్

మద్దూరు(హుస్నాబాద్): జేఏసీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఈప్రాంత ప్రజల చిరకాల కోరిక అని అన్నారు. ప్రజల ఆకాంక్ష కోసం నాలుగు మండలాల ప్రజలు ఏడేళ్లుగా శాంతియుతంగా పోరాటం నిర్వహిస్తున్నారని అన్నారు. పల్లా క్షమాపణ చెప్పకపోతే బీఆర్ఎస్ నాయకులను చేర్యాలలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, సకినాల బాల్‌రాజు, తిగుల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న పర్సు అందజేత



పర్సును అందజేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లు

సిద్దిపేటకమాన్: కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చిన మహిళ పర్సు పోగొట్టుకోగా ట్రాఫిక్ కానిస్టేబుళ్లు గుర్తించి బాధితురాలికి అప్పగించారు. ఈసంఘటన సిద్దిపేట రైతు బజారు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన రుతిక కూరగాయలు కొనుగోలు చేయడానికి సిద్దిపేట రైతు బజారులో కూరగాయలు కొనుగోలు చేసే క్రమంలో తన వద్ద ఉన్న పర్సును పోగొట్టుకుంది. అక్కడే విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లు మల్లేశం, మల్లేశంగౌడ్ పర్సును గుర్తించి మహిళకు అప్పగించారు. పర్సులో రూ. 2,300 నగదు, విలువైన పత్రాలు ఉన్నాయి.

గెలుపే లక్ష్యంగా పని చేయండి

నంగునూరు(సిద్దిపేట): బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కర్ణాటక మాజీ ఎమ్మెల్యే కుమార్‌పాటిల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నర్మేటలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించే వ్యూహం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, యాదమల్లు, నారాయణ, వెంకట్‌రెడ్డి, రవి, సతీష్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రమేశ్‌రెడ్డి, స్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, పక్కన వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం దిలాల్‌పూర్‌లో మండల బూత్ స్థాయి కమిటీల సమావేశం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. వ్యవసాయం దండగా అనే రోజుల నుంచి పండగలా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, సాగునీటి ప్రాజెక్టులు గ్రామీణ సమాజంలో గొప్ప పరివర్తనకు నాంది పలికాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గజ్వేల్‌లో ఈసారి ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు చేసేలా ఎన్నికల కార్యాచరణ ఉండాలన్నారు. ఇందుకోసం బూత్ కమిటీలు పటిష్టంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు బెండె మధు, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పీటీసీ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, సహకార సంఘం చైర్మన్ జేజాల వెంకటేశ్‌గౌడ్, నాయకులు మద్ది రాజిరెడ్డి, కృష్ణాగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, రవీందర్‌రావు, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, బొల్లారం ఎల్లయ్య, అశోక్, రమేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడి



సాగు గురించి రైతులకు వివరిస్తున్న బీఎస్‌రావు

మర్కూక్(గజ్వేల్): ఎకరా వరి సాగుకు అవసరమైన నీటితో నాలుగెకరాల ఆయిల్‌పామ్ పంటను సాగు చేయవచ్చని రాష్ట్ర ఆయిల్‌పామ్ కన్సల్టెంట్ డాక్టర్ బీఎస్‌రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన సంజీవరెడ్డి ఆయిల్‌పామ్ క్షేత్రంలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణాన్ని బట్టి మొక్కల పాదులలో తగినంత తేమ ఉండేలా నీరు అందించాలన్నారు. 8 సంవత్సరాల తర్వాత కోకో, మిరియాలు వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగేందర్‌రెడ్డి, ఆయిల్ ఫెడ్ అధికారులు శంకర్, విజయ్ ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): ఆయిల్‌పామ్ సాగువైపు రైతులు మొగ్గు చూపాలని రాష్ట్ర ఆయిల్‌పామ్ కన్సల్టెంట్ బీఎస్ రావు తెలిపారు. మండలంలోని తున్కిమక్తాలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడలు

సిద్దిపేటజోన్: అథ్లెటిక్స్‌లో బంగారు భవిష్యత్ ఉంటుందని స్కూల్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 16, 18, 20 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 140 క్రీడాకారులు పాల్గొన్నారు. సాయంత్రం ముగింపు సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి నాగేందర్ హాజరై క్రీడాకారులను అభినందించారు. వివిధ అంశాల్లో ఎంపిక అయిన వారిలో.. తేజస్విని, మౌనిక, రాహుల్, అరవింద్, గణేష్, దీక్షిత, అజయ్, అక్షిత, విష్ణు, నందు, సిరి, హారిక, నిఖిల్, రణధీర్, అజయ్ అభిషేక్, ఈశ్వర్, సాయిలు ఉన్నారు.

డీఆర్‌డీఓ సమీక్ష

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలో 50 మంది కూలీలతో పనులు చేయించాలని డీఆర్‌డీఓ పీడీ జయదేవ్ ఆర్య సూచించారు. బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. నర్సరీలు, హార్టికల్చర్ మొక్కలపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఓబులేషు, ఎంపీడీఓ రాము, ఈజీఎస్ ఏఈ రాజాబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'తొలిమెట్టు'లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు



మేరీ మిట్టి- మేరా దేశ్ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు

గజ్వేల్‌రూరల్: ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసేందుకు నిర్వహించ తలపెట్టిన ×తొలిమెట్టు≈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు భాగస్వాములవుతున్నట్లు గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ ఉమాశశి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తొలిమెట్టు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వారంలో ఒక రోజు ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి ×పిల్లల కోసం సామాజిక ఉద్యమం≈ కార్యక్రమం చేపడుతారని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో తమ కళాశాల నుంచి 200 మంది వలంటీర్లు పాల్గొననున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే మేరీ మిట్టి- మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ×అమృత కలశం≈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

సభ ఏర్పాట్ల పరిశీలన

హుస్నాబాద్: సీఎం కేసీఆర్‌పై ఉన్న నమ్మకం ,గౌరవంతో ప్రజా ఆశీర్వాద సభకు పల్లెలు కదిలి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఈనెల 15న నిర్వహించే కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014, 2018లో రెండుసార్లు ఎన్నికల ప్రచారాన్ని హుస్నాబాద్‌లోనే ప్రారంభించారని, మూడోసారి ఇక్కడినుంచి ప్రచారాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు తరలిరండి



మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: పట్టణంలో ఈనెల 15న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మహిళలు తరలిరావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత పిలుపునిచ్చారు. శుక్రవారం ఇంటింటికీ తిరిగి మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని హుస్నాబాద్ నుంచే ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజని, కౌన్సిలర్లు నళినిదేవి, సుప్రజ, కో ఆప్షన్ సభ్యులు శ్రీలత, అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు



చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

దౌల్తాబాద్(దుబ్బాక)/కోహెడరూరల్ (హుస్నాబాద్): ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దౌల్తాబాద్ ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం శేరిపల్లి బందారం మొండి చింత వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దౌల్తాబాద్ వైపు వెళ్తుండగా ఆయన వాహనాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై సాయిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కోహెడ క్రాస్ వద్ద ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.

కరెంటు కోసం రోడ్డెక్కిన రైతులు



రైతులకు నచ్చజెబుతున్న ఎస్ఐ నరేష్

మిరుదొడ్డి(దుబ్బాక): కరెంటు కోతలతో పంటలు ఎండుముఖం పడుతున్నాయని శుక్రవారం మండల పరిధిలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్యాల క్రాస్‌రోడ్డులో బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఆందోళనకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేష్ మద్దతు తెలిపారు. విషయం తెలుసుకున్న మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ విద్యుత్ అధికారులతో కలిసి ఆందోళన వద్దకు చేరుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి నిరసన కార్యక్రమాలు చేపట్టరాదని రైతులకు నచ్చజెప్పారు. కోతలు లేకుండా కరెంట్ ఇస్తామని విద్యుత్ అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ఆందోన విరమించారు. సుమారు గంట పాటు సాగిన ఆందోళనతో గజ్వేల్ మిరుదొడ్డి, దొమ్మాట రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

సంక్షిప్త వార్తలు

◆ **సఫాయి కార్మికుల శ్రమను గుర్తించాలి**



కొండపాక(గజ్వేల్): సఫాయి కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించాలని మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ ప్రభుత్వాన్ని కోరారు. కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి, ముద్దాపూర్, కుకునూరుపల్లి గ్రామ పంచాయితీల సఫాయి కార్మికులకు సొంత ఖర్చులతో దసరా, బతుకమ్మ పండుగను పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేశారు.

◆ **మాదిగలకు సామాజిక న్యాయం జరగాలి**

మిరుదొడ్డి(దుబ్బాక): రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు సామాజిక న్యాయం జరగాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి సిద్దిని రాజమల్లయ్య కోరారు. ఈనెల 23న తలపెట్టిన మాదిగల యుద్ధభేరి కరపత్రాలను శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు.

◆ **'దళితబంధు'ను అడ్డుకోవడం సరికాదు**

మిరుదొడ్డి(దుబ్బాక): దళిత బంధు పథకాన్ని ఎన్నికల కోడ్ పేరుతో అడ్డుకోవడం సిగ్గుచేటని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, సీసీసీ జిల్లా కో ఆర్డినేటర్ సూకూరి ప్రవీణ్, డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిరుదొడ్డిలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. రెండో దశ దళిత బంధు పథకం అమలులో ఇప్పటికే దుబ్బాక నియోజకవర్గం వెనకంజలో ఉందన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు బాలనర్సు, రాజు పాల్గొన్నారు.

◆ **అధికారులు సమయం ఇవ్వాలి**

హుస్నాబాద్: ఎన్నికల ప్రచారంలో భాగంగా వాల్ రైటింగ్, పోస్టర్లు, ఫ్లెక్సీల ఏర్పాటు అనుమతి కోసం కొంత సమయం ఇవ్వాలని టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి ఎన్నికల అధికారులను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల అధికారులు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి అనుమతి తీసుకోవడానికి సమయం ఇవ్వాలని కోరారు.

◆ **ఓటు హక్కుపై అవగాహన**

మిరుదొడ్డి(దుబ్బాక): నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ కోరారు. మండల పరిధిలోని చెప్యాలలో గురువారం రాత్రి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.

◆ **ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు**

వర్గల్(గజ్వేల్): ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వర్గల్ తహసీల్దార్ హరికిరణ్‌కుమార్ హెచ్చరించారు. శేరిపల్లిలోని సర్వేనంబర్ 448లో అర ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమణ యత్నం జరిగిందనే సమాచారంతో శుక్రవారం గ్రామానికి చేరుకుని పరిశీలించామని తెలిపారు.

◆ **నూతన నియామకం**

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని దేవక్కపల్లె కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పంజాల అజయ్ కుమార్‌గౌడ్‌ను నియమించినట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఓటర్లు ఇబ్బంది పడొద్దు



వడ్డేపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న గరిమా అగర్వాల్

రాయపోలు(దుబ్బాక): పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. శుక్రవారం మండలంలోని వడ్డేపల్లి, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆమె పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా కేంద్రాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని కేంద్రాల్లో ర్యాంపులు ఏర్పాటు చేయించాలన్నారు. అలాగే సరిగా వెంటిలేషన్ ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆమె వెంట తహసీల్దార్ దివ్య, ఎంపీడీఓ మున్నయ్య, సర్పంచ్ చంద్రశేఖర్, కొంరయ్య తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఎమ్మెల్యే సతీష్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేజేఆర్ గార్డెన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించి బెస్ట్ టీచర్ అవార్డులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా ట్రస్మా నాయకులు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం బీసీ, దళిత, మైనార్టీ బంధులో ప్రాధాన్యం కల్పించాలన్నారు. జీవిత బీమా హెల్త్ కార్డులు, హుస్నాబాద్ ట్రస్ట్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఉపాధ్యాయులకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, నియోజకవర్గ అధ్యక్షుడు కాయిత నారాయణరెడ్డి, కార్యదర్శి ఆదిరెడ్డి, కోశాధికారి సమ్మిరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్, నాయకులు శైలేందర్, శ్రీధర్‌రెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి కోనాపూర్ సర్పంచ్



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దౌల్తాబాద్(దుబ్బాక)/రాయపోలు/మిరుదొడ్డి: దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాపూర్ సర్పంచ్ పంచామి స్వామితో పాటు ముగ్గురు వార్డు సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈసందర్భంగా సర్పంచ్ స్వామి మాట్లాడుతూ.. సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై సుమారు ఐదేళ్లు గడుస్తున్నా నేటికీ ప్రోత్సాహం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. నిధులు లేక గ్రామంలో అభివృద్ధి పనులు చేయలేకపోయానని పేర్కొన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, నాయకులు అనిల్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

అలాగే రాయపోలు మండలంలోని రామారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన ఇద్దరు బీఆర్ఎస్ వార్డు సభ్యులతో పాటు మిరుదొడ్డికి చెందిన 20 మంది రైతులు బీజేపీలో చేరారు.

ఉత్సవాలకు వేళాయే..

- రేపటి నుంచి దేవీ శరన్నవరాత్రోత్సవాలు
- ముస్తాబైన విజయ దుర్గాక్షేత్రం

13జీజేడబ్లు52:

ముస్తాబైన మల్లికార్జున క్షేత్రం

కొండపాక(గజ్వేల్): మండలంలోని మర్పడ్గ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున క్షేత్రం విజయదుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 15వ తేదీ నుంచి 23 వరకు జరిగే ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల 15 ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రతిష్ఠ కలశస్థాపనతో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమై 23వ తేదీ సోమవారం విజయదశమి శమీపూజతో ముగుస్తాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వహణ కమిటీ సభ్యులు కోరారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

సిద్దిపేటఅర్బన్: మండలంలోని పొన్నాలలో కిరాణా దుకాణాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు సిద్దిపేట త్రీ టౌన్ సీఐ భానుప్రకాష్ శుక్రవారం తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బంది దుకాణాలపై దాడి చేసి 11 లీటర్ల మద్యం పట్టుకున్నారని పేర్కొన్నారు. పిల్లిగుట్ల శేఖర్ దుకాణంలో రూ.4 వేల విలువైన 8.5 లీటర్ల మద్యం, ఎద్దుల కుంటయ్య దుకాణంలో రూ. 3 వేల విలువైన 2.7 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

బతుకమ్మ సంబురాలు



దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు, అధ్యాపకులు



హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో..



చిన్నకోడూరులో బతుకమ్మలతో విద్యార్థులు

చిన్నకోడూరు(సిద్దిపేట)/హుస్నాబాద్‌రూరల్/ దుబ్బాకటౌన్: చిన్నకోడూరు మండలపరిధిలోని అనంతసాగర్, గంగాపూర్, అల్లీపూర్, చిన్నకోడూరు, ఇబ్రహీంనగర్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులతో కలిసి లెక్చరర్లు బతుకమ్మ ఆడిపాడారు. దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు వైభవంగా నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ స్వాతి, సాంస్కృతిక విభాగం కో ఆర్డినేటర్ వెంకటేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలను అందంగా పేర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.